ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 132 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 21 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



లేటరల్ ఎంట్రీ పోస్టులపై
## కేంద్రం యూటర్న్
**విపక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో తగ్గిన ప్రభుత్వం**
**కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. కీలక ఉత్తర్వులు జారీ**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): వివిధ మంత్రిత్వ శాఖలలో 'లేటరల్ ఎంట్రీ' ద్వారా పోస్టుల భర్తీపై కేంద్ర ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. కేంద్ర ప్రభుత్వంలోని 45 కీలక పదవుల్లోకి కాంట్రాక్టు పద్ధతిలో ప్రైవేటు వారిని నియమించడానికి యూపీఎస్సీ జారీ చేసిన 'ల్యాటరల్ ఎంట్రీ'పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బీజేపీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. కీలక ఉత్తర్వులు జారీ చేశారు. యూపీఎస్సీ నిర్ణయం సామాజిక న్యాయంతో ముడిపడి ఉండాలని పేర్కొన్నారు. యూపీఎస్సీ ..మిగతా 2లో



రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై
# దుమారం



**సచివాలయం ముందు ఏర్పాటుకు నిర్ణయం**
**తీవ్రంగా తప్పుపట్టిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**
**పెట్టి తీరుతాం..టచ్ చేస్తే అంతేనంటూ సిఎం రేవంత్ హెచ్చరిక**
**రాజీవ్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు**



హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): ప్రస్తుతం తెలంగాణలో విగ్రహాల వార్ నడుస్తోంది. విగ్రహాలకు సంబంధించి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న అధికార కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్ గట్టిగానే విమర్శలు చేస్తోంది. సమస్యలను పక్కదారి పట్టించే డ్రామాలంటూ బిజెపి మరోవైపు ఎదురుదాడికి తెగించింది. తాము అధికారంలెకి వస్తే సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఘాటు వ్యాఖ్యలు పెనుదుమా రాన్ని రేపుతున్నాయి. కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించు కుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుం టున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం ..మిగతా 2లో



## రుణమాఫీలో ఆలస్యం సరికాదు
**వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నముక**
**ప్రభుత్వ ఆశయం మేరకు బ్యాంకర్లు సహకరించాలి**
**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు**

హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. గ్రావిరీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామ న్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల ..మిగతా 2లో

## సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం
**మరోమారు స్థల పరిశీలనచేసిన సిఎం రేవంత్**
**అలయ్‌భలయ్‌కు సిఎంను ఆహ్వానించిన దత్తన్న**



2

## రుణమాఫీపై ఎందుకీ దోబూచులాట
**సిఎం, మంత్రుల మధ్య అవగాహనా లోపం**
**మాజీమంత్రి హరీష్ రావు ఆగ్రహం**

సిద్దిపేట, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.31 వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేసినట్టు చెప్పడం హాస్యాస్పదమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాతోక లేకుండా రోజుకో తీరుగా మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. మంగళవారం సిద్దిపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా ఆందోళన చేస్తున్నారని చెప్పారు. సీఎం, మంత్రులు ఇష్టానుసారం మాట్లాడి గందరగోళం సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. రుణమాఫీ జరిగితే రైతులు ఎందుకు ఆందోళన చేస్తారని ప్రశ్నించారు. రుణమాఫీపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రేమో ..మిగతా 2లో



తెలంగాణలో ఐదు రోజుల పాటు
## భారీ వర్షాలు
**ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ**
**హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**



హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): రాబోయే ఐదురోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని సూచించింది. ఉత్తర తమిళనాడు, పరిసర ప్రాంతాలను ఆనుకొని ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉందని తెలిపింది. నిన్నటి ఉ పరితల ఆవర్తనం రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 0.5 కిలోమీటర్ల తక్కువ ఎత్తులో కొనసాగుతుందని, ద్రోణి రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమొరిన్ ప్రాంతం వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్‌తో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 30 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. బుధవారం ..మిగతా 2లో



## వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి
**డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ చైర్మన్‌గా గుత్తా అమిత్**

హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్‌కు గుడ్ బై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఒక్కొక్కరికి ప్రాధాన్యత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పార్టీ కండువా కప్పుకున్న నేతలకు పదవులు ఇవ్వగా.. తాజాగా ఒక యంగ్ లీడర్‌కు, మరో సీనియర్ నేతకు కీలక పదవులు ఇస్తూ రేవంత్ సర్కార్ జీవోలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కేబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డిని నియమించారు.

## జలమండలి ఈడీగా మయాంక్ మిట్టల్
**హైదరాబాద్‌లో ఆమ్రపాలికి కీలక పదవి.. మరో ఆరుగురు ఐఏఎస్‌ల ట్రాన్స్‌ఫర్**

హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించింది. ఇప్పటిదాకా ఆమ్రపాలికి కొన్ని అదనపు బాధ్యతలు ఉండగా వాటి నుంచి ప్రభుత్వం రిలీవ్ చేసింది. ప్రస్తుతం ఆమె హెచ్ఎండీఏ జాయింట్ డైరెక్టర్, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తుండగా.. ఇకపై జీహెచ్ఎంసీ కమిషనర్‌గా కొనసాగనున్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి ఇక పూర్తి బాధ్యతలు తీసుకోనుండగా.. మూసీ నది డెవలప్‌మెంట్ ఎండీగా దాన కిషోర్‌ను, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాత్సవను ప్రభుత్వం నియమించింది. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ఛాహత్ బాజ్‌పేయ్‌ను ప్రభుత్వం నియమించింది. హెచ్ఎండబ్ల్యూఎస్ (హైదరాబాద్ వాటర్ వర్క్స్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మయాంక్ మిట్టల్‌ను నియమంచారు. మయాంక్ మిట్టల్ ప్రస్తుతం నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేస్తున్నారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా సర్ఫరాజ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.



ఆమ్రపాలి



మయాంక్ మిట్టల్

## కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు
**అభిషేక్ మను సింఘ్వికి అందుకే రాజ్యసభ పదవి**
**కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): లిక్కర్ కేసులో అరెస్టయి జెల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేం దుకు ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు వినిపిస్తు న్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వీకి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో ..మిగతా 2లో

# రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై దుమారం

మొదటి పేజీ తరువాయి...

పెట్టాలా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా? నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా?. అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు... బిడ్డా.. మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా? బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తా మని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని



ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఇవే తార్కాణాలు అని ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండు ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు. నిజామాబాద్‌లో పోలీసుల వేధింపులతో విసుగుచెందిన ఓ స్వీట్ షాపు యజమాని తన దుకాణాన్ని మూసివేస్తూ ఒక బ్యానర్ పెట్టారని తెలిపారు. ఒకవైపు ఇలా నిజామాబాద్‌లో చిన్న వ్యాపారులను వేధించడంలో బిజీగా ఉంటే.. మరోవైపు వరంగల్‌లోని రద్దీ రహదారిపై నిర్వహించిన కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో ఏసీపీ పాల్గొన్నారని వెల్లడించారు. ఈ వేడుకల్లో క్రాకర్స్ కాల్చడం వల్ల అమాయకులు గాయపడ్డారని మండిపడ్డారు.



## తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, తో పాటు జగిత్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. హైదరాబాద్ జంట నగరాలతో పాటు యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల, వనపర్తి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, నారాయణపేట, సిద్దిపేటలో భారీ నుంచి అతిభారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరిలో అత్యధికంగా 17 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. భోనగిరిలో 13, నందనంలో 12, వనపర్తి జిల్లా కనాయిపల్లిలో 11.7, శ్రీరాంగాపూర్‌లో 13, జోగులాంబ గద్వాల జిల్లా అయిజలో 13.3, చిన్న తాండ్రపాడులో 12, వెంకటాపూర్‌లో 12.1 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

## రుణమాఫీపై ఎందుకీ దోబూచులాట

మొదటి పేజీ తరువాయి...

రుణమాఫీ పూర్తి చేసినట్లు డబ్బా కొడుతున్నారని.. మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం రుణమాఫీ పూర్తి కాలేదంటున్నరని అన్నారు. మొన్న ఖమ్మం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రూ.18వేల కోట్లతో రుణమాఫీ పూర్తిగా చేసినట్లు ప్రకటించారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తికాలేదని.. ఇంకా 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామన్నారని తెలిపారు. మరో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇంకా 17 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదంటున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే పచ్చి అబద్ధం చెప్పారని అన్నారు. ఏకంగా 31వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేసినట్లు ప్రకటించారని.. ఏది నిజం. ఇందులో ఎవరి మాటలు నమ్మాలో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. ఒకవైపు రుణమాఫీ కాక రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నారన్నారు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడి మరింత గందరగోళం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ నేతలు రోజుకో తీరున మాట్లాడుతున్నారని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.31వేల కోట్ల రుణమాఫీ జరిగిందని చెప్పారు, సీఎం సమక్షంలోనే భట్టి అసత్యాలు చెప్పారని విమర్శించారు.

## లేటరల్ ఎంట్రీ పోస్టులపై కేంద్రం యూటర్న్

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని యూపీఎస్సీ ఛైర్మన్‌కు లేఖ రాశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. సామాజిక న్యాయంపై మోదీ సర్కారు దృష్టి సారించిన నేపథ్యంలో ఈ అంశాన్ని సవిరీక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శులు/ డైరెక్టర్ల నియామకానికి యూపీఎస్సీ ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించింది. దీన్ని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ తప్పుపట్టారు. దానిని జాతి వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఉన్నత స్థానాల్లో అణగారిన వర్గాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడం లేదని.. దీన్ని మెరుగుపరిచే బదులు.. లేటరల్ ఎంట్రీ ద్వారా వారిని ఆ పదవులకు దూరం చేస్తున్నారన్నారు. సమాజ్‌వాదీ, బీఎస్పీ సైతం ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. భాజపా తమ అనుయాయులను పెద్ద పదవుల్లో కూర్చోబెట్టేందుకు చేస్తున్న కుట్రగా పేర్కొన్నాయి. దీన్ని జాతివిద్రోహ చర్యగా అభివర్ణించిన ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్.. అక్టోబర్ 2న దీనిపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బీఎస్పీ అధినేత్రి లేటరల్ ఎంట్రీలను రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల విమర్శలను భాజపా దీటుగా తిప్పికొట్టింది. లేటరల్ ఎంట్రీ నియామకాల్లో పాటించే నిబంధనలను గుర్తుచేసే పలు ఆదేశాలను ఉటంకించింది. ఈ విధానంలోనూ రిజర్వేషన్లను కచ్చితంగా పాటించాలంటూ 2020లో కేంద్ర హోంశాఖ విడుదల చేసిన ఓ మెమోను గుర్తుచేసింది. రాహుల్ గాంధీ చెప్పేవన్నీ అబద్ధాలని కొట్టి పారేసింది. ఈ విమర్శలపై ఇదివరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 'ఉన్నతోద్యోగాల్లో లేటరల్ ఎంట్రీపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు ఆ పార్టీ ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నాయి. ఈ విధానాన్ని తీసుకొచ్చింది గత యూపీఏ ప్రభుత్వమే. 2005లో వీరప్ప మొయిలీ అధ్యక్షతన నియమించిన రెండో ఎస్సార్సీ సైతం ఈ విధానాన్ని బలంగా సమర్థించింది. దాన్ని అమలుచేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం పారదర్శక విధానాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఈ ప్రకటనను కేంద్రమంత్రి, ఎన్డీఏ భాగస్వామ్య లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్‌తో పాటు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఈ పద్దతిని తప్పుపట్టారు.

## కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యనించారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి.. రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనద్కెన శ్కెలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడిరదన్నారు. కాంగ్రెస్ నేతలే కేసీఆర్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నారని కేంద్ర మంత్రి చెప్పారు. అభిషేక్ సింఘ్వీ పెద్ద న్యాయవాది, అనుభవజ్ఞుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్‌లో గట్టిగా వాదిస్తారని అనుకున్నా. కానీ తీరా చూస్తే.. లిక్కర్ కేసులో అరెస్టై జ్కెల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలి. ఇన్నాళ్లు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం.. జ్కెలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జ్కెలుకు పంపలేదు? ఎందుకంటే కాంగ్రెస్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు. రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు కల్ల. బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ. ఆ పార్టీతో పొత్తు ఉండదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం తథ్యం.' అని బండి సంజయ్ అన్నారు. అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు. ఈ కారణంగానే బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాము 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిలదీస్తుంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజీవ్ గాంధీ విగ్రహం పేరుతో లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సరైన గుణ పాఠం చెబుతారన్నారు. బీజేపీనే కవితకు బెయిల్ ఇప్పిస్తోందని చెప్పడం దుర్మార్గం అన్నారు. బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాదిరిగా కోర్టులో కవిత బెయిల్ కోసం వాదిస్తున్నామా? అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. బెయిల్ ఇచ్చేది కోర్టులు అని.. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సరికాదని వార్నింగ్ ఇచ్చారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశంపై స్పందించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పందించిందన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని, జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హిందూ సమాజం అంతా సంఘటితం కావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు .

## రుణమాఫీలో ఆలస్యం సరికాదు

మొదటి పేజీ తరువాయి...

రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడిరచారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024%-%25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62? వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించండి. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నాం. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధి చేయండి. 20 24%-%25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నాను. మొదటి క్వార్టర్ లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62శాతం వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. రాష్ట్రం యొక్క నగదు నిల్వలనిష్పత్తి మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకర్లది కీలకపాత్ర అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతుల ఖాతాల్లో తప్పులు సరిదిద్ది వారికి లబ్ది చేకూరేలా చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో పంటలు సాగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం కింద రూ.18వేల కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని తుమ్మల చెప్పుకొచ్చారు. కొంత మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని, అందుకు రకరకాల కారణాలు ఉన్నాయని చెప్పారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరించి రైతులకు తోడుగా నిలవాలని బ్యాంకర్లకు మంత్రి సూచించారు. నగదు జమ కాని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదని మంత్రి చెప్పుకొచ్చారు. గ్రామస్థాయిలో పని చేసే బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను రైతుల రుణ ఖాతాల్లో తప్పులు సరిదిద్దేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా బ్యాంకర్లను మంత్రి తుమ్మల కోరారు. రుణ మాఫీ చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేయడానికి సహకారం అందించాలని బాధ్యత బ్యాంకర్ల ఉందన్నారు. అంకెలు చదువుకోవడానికి ప్రతి మూడు నెలలకోసారి విరీటింగులు, బ్యాంకర్ల సదస్సు నిర్వహించడంలో అర్థం లేదని తుమ్మల పేర్కొన్నారు. రైతులు, పేదలు, నిమ్నవర్గాల ప్రజలకు పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా చేయడంలో కీలకంగా వ్యవరించాలని మంత్రి తుమ్మల బ్యాంకర్లను కోరారు.



## సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సెక్రటేరియట్ ఆవరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడ తెలంగాణ తల్లిని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసినట్లు వెల్లడిరచారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో మరోసారి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి.... ఇందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచివాలయ ఆవరణను పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు స్థలం, ఏరియా డిజ్కెన్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సూచించారు. పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం వెంట డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భేటీ అయ్యారు. అక్టోబర్‌లో నిర్వహించే అలయ్‌భలయ్ కార్యక్రమానికి రావాలని కోరారు. దత్తాత్రేయతో పాటు ఆయన కూతురు కూడా ఉన్నారు. దసరా మరునాడు అలయ్‌భలయ్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# ఉప్పొంగిన పెద్దవాగు





### ఆరు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
### విద్యార్థులు ఎలా దాటాలో అర్థం కాక అవస్థలు

అలంపూర్,ఆగస్టు20(ప్రభాత ఉదయం)రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు ఉప్పొంగుతూనే ప్రవహిస్తున్నాయి. గ్రామాలకు వెళ్లే రహదారులపై ఉన్న వంకలు, వాగులు నీటి కుంటలు వర్షపు నీటితో నిండుకుండలా కనిపిస్తున్నాయి. అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు- అమరవాయి మధ్య పెద్దవాగు ఉధృతి రాత్రి 7 గంటలైనా తగ్గుముఖం పట్టలేదు. దీంతో అమరవాయి నారాయణపురం పెద్ద అముదాలపాడు, కలుకుంట్ల, గోకులపాడు చెన్నిపాడు గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. మనవపాడు మండల కేంద్రానికి ఆయా గ్రామాల నుండి వచ్చిన విద్యార్థుల సైతం ఎటు వెళ్లాలో అర్థం కాక పెద్దవాగు సమీపంలో రోడ్డుపైనే గంటల పాటు నిల్చున్నారు. మానోపాడు, నారాయణపురం, గోకులపాడు గ్రామాల దగ్గర ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుచోట పోలీస్ పహరాను ఏర్పాటు చేశారు. వాగులు దాటలేని పరిస్థితి ఉందని ఎవరు కూడ దాటడానికి సాహసం చేయకండి అని ఎస్సై చంద్రకాంత్ హెచ్చరిస్తూ గస్తీ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి వాగు ప్రవాహం గంట గంటకు పెరుగుతూనే ఉంది.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో లోతట్టు ప్రాంతాలు జలమయం


కాలనీ లో వర్షం నీరు


చెరువును తలపిస్తోన్న రోడ్లు


అలీ నగర్ రోడ్డు లో పారుతున్న వర్షం నీటిని పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్

బుద్వేల్, ఆగస్టు20(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి బుద్వేల్ వర్మ కాలనీ పక్కన వెంచర్లో ఉన్న ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది . దీంతో ఆ ఇళ్లలో ఉండేవారు బయటికి రాలేని పరిస్థితి నెలకొంది . ఈ సమస్య గత పది సంవత్సరాలుగా ఉందని , అధికారులు సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరారు.

**రోడ్డు మధ్యలో డివైడర్ కట్టడంతో చెరువును తలపించిన అలీనగర్ రోడ్డు :**

చాంద్రాయణగుట్ట నుంచి మైలార్ దేవ్ పల్లి వచ్చే మార్గంలో రోడ్డు మధ్యలో డివైడర్ కడుతున్నారు. డివైడర్ కట్టడం వల్ల సోమవారం కురిసిన వర్షానికి వరద నీరు కింది వైపు వెళ్లకుండా రోడ్డుపైనే నిలిచిపోయి చెరువును తలపించింది. దీంతో గంటలు తరబడి వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి.

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి:**

మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు వచ్చి నిల్వ ఉండడంతో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఎన్టీఆర్ నగర్, దుర్గా నగర్, టీఎన్జీవోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.


ఎన్ టీ ఆర్ నగర్ లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటన


నగదుతో ఏసీబీ అధికారులకు చిక్కిన జలమండలి మేనేజర్ స్ఫూర్తి రెడ్డి

# ఏసీబీ వలలో జలమండలి మేనేజర్ స్ఫూర్తి రెడ్డి

### మంచినీటి కనెక్షన్ కోసం లంచం డిమాండ్..
### 30 వేలు నగదు లంచం తీసుకుంటూ
### ఏసీబీ అధికారులకు పట్టుబడిన మేనేజర్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి

గండిపేట, ఆగస్టు20(ప్రభాత ఉదయం) జలమండలి డివిజన్ 18(మణికొండ ) లో మేనేజర్ గా పనిచేస్తున్న స్ఫూర్తి రెడ్డి మంచినీటి కనెక్షన్ కోసం లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.... జలమండలి డివిజన్ 18 మణికొండ సెక్షన్ లో స్ఫూర్తి రెడ్డి మేనేజర్ గా పనిచేస్తున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నేక్నాపూర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి ఇటీవల ఇంటిని నిర్మించుకున్నారు. ఉపేంద్ర నాథ్ రెడ్డి మంచినీటి కనెక్షన్ కోసం జలమండలి మేనేజర్ స్ఫూర్తి రెడ్డి ని నాలుగు రోజుల క్రితం కలిశారు. అయితే స్ఫూర్తి రెడ్డి తమ ఔట్సోర్సింగ్ ఉద్యోగి నవీన్ గౌడ్ వివరాలు చెప్తాడని సూచించింది. అయితే నవీన్ గౌడ్ ఉపేంద్ర నాథ్ రెడ్డికి మంచినీటి కనెక్షన్ కోసం 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. మంచినీటి కనెక్షన్ కోసం లంచం డిమాండ్ చేయటంతో జలమండలి మేనేజర్ స్ఫూర్తి రెడ్డి పై ఏసీబీ అధికారులకు ఉపేంద్ర నాథ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఏసీబీ డిఎస్పి శ్రీధర్ సూచనలు మేరకు పథకం ప్రకారం రసాయనాలతో కూడిన 30వేల నగదును ఏసీబీ అధికారులు ఉపేంద్ర నాథ్ రెడ్డికి ఇచ్చారు. ఉపేంద్ర నాథ్ రెడ్డి మణికొండ లోని జలమండలి కార్యాలయానికి వెళ్లి స్ఫూర్తి రెడ్డి ని కలవగా ఔట్సోర్సింగ్ ఉద్యోగి నవీన్ గౌడ్ ను కలవాలని సూచించారు. కార్యాలయానికి నవీన్ గౌడ్ సమీపంలోని మఱ్ఱి చెట్టు వద్ద ఉపేంద్ర నాథ్ రెడ్డి కారులో 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ప్రత్యక్షంగా పట్టుకున్నారు. జలమండలి మేనేజర్ స్ఫూర్తి రెడ్డి సూచనలు మేరకు తాను లంచం అడిగానని ఔట్సోర్సింగ్ ఉద్యోగి నవీన్ గౌడ్ ఏసీబీ అధికారులకు వివరించారు. దీంతో ఏసీబీ డిఎస్పి శ్రీధర్ జలమండలి మేనేజర్ స్ఫూర్తి రెడ్డి, ఔట్సోర్సింగ్ ఉద్యోగి నవీన్ గౌడ్ పై అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో సమర్పించారు.


స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పి స్తున్న పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

# ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

### నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(ప్రభాత ఉదయం)ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, టెలికాం రంగంలో సరికొత్త సంస్కరణలు తెచ్చి భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహా ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు ఎంపి మల్లు రవి,జెడ్పి మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ పలు సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి కోసం విమానయానం టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై పన్నులు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ మహనీయుడు ప్రవేశ పెట్టిన ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకు పోతుందన్నారు. .ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.


కుమారునితో బీట్కురీ ఉదయ్ భాస్కర్..


మనుమనితో తాత, నానమ్మల సంతోషం

# తన కుమారుని కోసం రెండు సంవత్సరాలు కష్టపడ్డాను

బుద్వేల్, ఆగస్టు20(ప్రభాత ఉదయం): తన కుమారుని రెండు సంవత్సరాల పాటు కంటికి రెప్పలా చూసుకున్నానని అలాంటి కుమారుడు అంటే తనకు ఇష్టం లేదని తన బార్య అలేఖ్య చెప్పిన దాంట్లో వాస్తవం లేదని హైదర్ గూడ కు చెందిన బీట్కురీ ఉదయ్ భాస్కర్ అన్నారు. ఈనెల 16న తన భార్య , కుటుంబ సభ్యులతో కలిసి హైదర్ గూడ లోని మా ఇంటికి వచ్చి తన కుమారుడు అంటే ఇష్టం లేదని ...తాను ఇష్టమని చెప్పి నానా హంగామా చేసిందని ఉదయ్ భాస్కర్ తెలిపారు. అలైఖ్య కుటుంబ సభ్యులు, ఆమె వెంట వచ్చిన మనుషులు మా ఇంటి పై దాడి చేసి గ్రిల్స్ , కిటికీలు ధ్వంసం చేశారని వాపోయారు.

**గొడవ ఎందుకు....?**

2014లో తన వివాహం ఫతేనగర్ కు చెందిన అలేఖ్యతో జరిగిందని, 2016లో కుమారుడు జన్మించాడన్నారు . తమకు కుమారుడు పుట్టినప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడని, మంచి బరువుతో కూడా పుట్టాడని గుర్తు చేశారు. బాబు పుట్టిన మూడు రోజుల తర్వాత గ్లూకోస్ తక్కువై ఆరోగ్య సమస్యలు వచ్చాయని తెలిపారు . దీంతో బాబును రెండు సంవత్సరాల పాటు మంచి మంచి ఆసుపత్రులలో చూపించి ఫిజియోథెరపీ లాంటి వైద్య చికిత్సలు చేపించానన్నారు. రాత్రిళ్ళు డ్యూటీ చేసుకొని, తిరిగి ఉదయమే వచ్చి ఆసుపత్రికి వెళ్లి చికిత్స అందించానన్నారు. బాబును హాస్పిటల్ కు తీసుకు వెళ్లాలంటే నా బార్య అలేఖ్య పుట్టింటికి వెళ్తానని గొడవ పెట్టుకునేదని అన్నారు. వద్దని చెప్పినందుకు అలిగి అమ్మ గారి ఇంటికి వెళ్లిపోయి తనపై కేసు పెట్టిందన్నారు. అలైఖ్య కు కుటుంబ సభ్యులు మద్దతు తెలిపి తనను Often విధాలుగా హింసించారన్నారు. కేసు కోర్టులో ఉన్న సమయంలో అనవసరంగా వచ్చి తన పరువును బజారుకీడ్చిందన్నారు. ప్రతి నెల ఆమెకు పదివేల రూపాయలు ఖర్చులకోసం ఇస్తున్నామన్నారు.

**న్యాయ స్థానం ఎలా చెబితే అలా నడుచుకుంటా..**

తనకు భార్య పిల్లలు అంటే ఇష్టమని, చిన్నచిన్న గొడవల కారణంగా ఇంత పెద్ద సమస్యలు ఏర్పడ్డాయని ఉదయభాస్కర్ అన్నారు. తనకు తన కుమారుడు అంటే కొండంత బలమని గుర్తు చేశారు . న్యాయస్థానం చెప్పే తీర్పుకు కట్టుబడి ఉంటానన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు

బుద్వేల్, ఆగస్టు20(ప్రభాత ఉదయం): గచ్చిబౌలిలో ఇంటర్న్ షిప్ చేయడానికి వెళ్తూ ఆఫీస్ బస్సు ఎక్కడానికి రోడ్డు దాటుతుండగా ఓ యువతి ప్రమాదానికి గురైంది. వేగంగా వచ్చిన స్కూల్ బస్సు ఢీ కొనడంతో తీవ్ర గాయాలకు గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది . వివరాలు ఈ విధంగా ఉన్నాయి.... అత్తాపూర్ కు చెందిన రామిరెడ్డి కుమార్తె హారికకా రెడ్డి (23) ఫార్మా కోర్సు పూర్తి చేసింది. గచ్చిబౌలిలోని ఒక కంపెనీలో ఇంటర్న్ షిప్ చేస్తుంది. ప్రతిరోజు అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 132 వద్దకు పికప్ వ్యాన్ వస్తుంది. మంగళవారం పికప్ వ్యాన్ ఎక్కడానికి తండ్రి రామిరెడ్డి తో కలిసి ఉదయం 7:40 నిమిషాలకు 132 పిల్లర్ వద్దకు వెళ్ళింది . వర్షం వస్తుండడంతో ఫ్లై ఓవర్ దగ్గర నిలబడ్డారు. ఆఫీస్ వ్యాన్ రాగానే రోడ్డు దాటుతుండగా స్కూల్ బస్సు ఢీ కొట్టింది. దీంతో హారిక తీవ్ర గాయాలకు గురైంది. కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


రోడ్డు ప్రమాదంలో గాయపడిన హారిక రెడ్డి

# టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్‌గా లక్ష్మి ప్రియ

**బుద్వేల్, ఆగస్టు20(ప్రభాత ఉదయం): జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం సెక్షన్ ఆఫీసర్ గా లక్ష్మీ ప్రియ మంగళవారం డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ కు రిపోర్టు చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో పని చేసిన లక్ష్మీ ప్రియ బదిలీపై రాజేంద్రనగర్ కు వచ్చారు.**




ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలసి రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

బుద్వేల్, ఆగస్టు20(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం కలిసి విన తిపత్రం అందించారు. రానేంద్రనగర్ నియోజకవర్గం లో ఉన్న పలు సమస్యలను ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గల ఐదు డివిజనులు,ఒక కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలు, ఒక మండలం ఉన్నాయని వివరించారు. శంషాబాద్ మండలంకు అధిక నిధులు కేటాయించలని కోరారు, శంషాబాద్ మండలం 111 జీవో కారణంగా నిధుల లేమితో అభివృద్ధి కుంటుపడిదని, ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. గండిపేట్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేని కారణంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి ఫీజులు కట్టలేకపోతున్నారన్నారు. గండిపేట మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని కోరారు.

# మహిళలకు పెద్దన్నగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్: శరణమ్మ

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ మహిళలకు పెద్దన్నగా నిలుస్తూ మహిళా అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని మహిళా నాయకురాలు శరణమ్మ అన్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వగృహానికి వెళ్లి శరణమ్మ రాఖి కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.**


ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు రాఖీ కడుతున్న మహిళ నాయకురాలు శరణమ్మ

# పహల్ ఫుడ్స్‌లో విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

బుద్వేల్, ఆగస్టు20(ప్రభాత ఉదయం): బిస్కెట్ కంపెనీలో వెల్డింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మోసిన్ ఖాన్ (34) కుటుంబం గత 20 సంవత్సరాలు క్రితం మహారాష్ట్ర నుండి వలస వచ్చి కాటేదాన్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రస్తుతం మోసిన్ ఖాన్ కుటుంబం టి ఎన్ జి ఓ ఎస్ కాలనీలో నివాసం ఉంటుంది.. మోసిన్ ఖాన్ నిన్న వెల్డింగ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కంపెనీలో విద్యుత్ ఘాతానికి గురై కుప్పకూలాడు. ఈ విషయాన్ని గమనించిన(పహాల్ ఫుడ్స్)రవి ఫుడ్స్ కంపెనీ యాజమాన్యం మొసిన్ ఖాన్ ను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మొసిన్ ఖన్ మృతి చెందాడు.

**రూ.14లక్షలు నష్ట పరిహారం:**

మరణించిన మోసీన్ ఖాన్ కు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. మంగళవారం పరిశ్రమ యాజమాన్యంతో ఏ ఐ టీ యు సీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడి 14 లక్షల రూపాయలు మరణించిన కుటుంబానికి చెక్కుల రూపంలో ఇప్పించడం జరిగింది. వారి స్వస్థలం అయినా ఉత్తర్ ప్రదేశ్ కు తీసుకపోవడానికి అంబులెన్స్ ఖర్చులకోసం రూ. 70 వేలు ఇప్పించడం జరిగింది. ఇప్పించిన డబ్బులను ఇద్దరు పిల్లల పేర్ల మీద బ్యాంకులో డిపాజిట్ చేయాలని మేజర్ అయ్యేంతవరకు ఆ కుటుంబాల సభ్యులకు చెప్పడం జరిగింది.


విద్యుత్ షాక్‌తో మరణించిన మోసీన్ ఖాన్


మోసీన్ ఖాన్ కుటుంబ సభ్యులకు రూ.14 లక్షల చెక్కులను అందచేస్తున్న కంపెనీ మేనేజర్ సుబ్బారావు, చంద్రయ్య లు. చిత్రంలో ఏ ఐ టీ యు సీ నాయకుడు వనంపల్లి జైపాల్ రెడ్డి

## భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఎన్ఆర్ఐ ధరణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి**

**రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేస్తున్న సూచనలను వింటున్న జిల్లా కలెక్టర్ బి ఎస్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(ప్రభాత ఉదయం)భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ యాక్ట్ పై జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజన్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని, రాష్ట్ర వ్యాప్తగా పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని రెవిన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు మరింత వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అవసరమైతే పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23 లేదా 24 తేదీలలో జిల్లా స్థాయిలలో మేధావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని నివేదికలు అందజేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి సరియైన వాటిని పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు శ్రీనివాస రావు, నర్సింగ రావు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## స్వర్గీయ రాజీవ్ గాంధీ హాయంలో దేశంలో విప్లవాత్మక మార్పులు

**మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్**

**కొత్తకోటలో ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయరాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

కొత్తకోట, ఆగస్టు 20( ప్రభాత ఉదయం) భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ హాయంలో దేశంలో విప్లవాత్మక మార్పులు జరిగాయని మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ అన్నారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 జయంతి వేడుకలను మండల, పట్టణ అధ్యక్షులు బీచుపల్లి, మేస్త్రి శ్రీను,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ మాట్లాడుతూ... భారతదేశంలో వ్యవసాయం, కంప్యూటర్ రంగం, అన్ని రంగాల్లో భారతీయ దేశాన్ని ముందుకు నడిపించిన ఒకే ఒక వ్యక్తి రాజీవ్ గాంధీ అనిఅన్నారు. నూతన పరిశ్రమలు తెచ్చి విదేశీ పెట్టుబడులకు నాది పలికిన మార్గ దర్శకుడు భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని చెప్పారు. రాహుల్ గాంధీతండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కనీసం ఉపాధి కూడా దొరకని పేదలకు 100 రోజుల పని కల్పించి ప్రతి బీదవానికి జీవనోపాధిని కల్పిస్తున్నారని చెప్పారు. భారతదేశం అన్ని రంగాల్లో బాగుపడుతుందంటే రాజీవ్ గాంధీ కుటుంబమే ఈ దేశానికి రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి,సలీంఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిపి రాములు, శేఖర్ రెడ్డి, మిషేక్ ,సంధవెంకటేష్,,సుభాష్, జెకె రాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మ్యాన్ హెూల్ శుభ్రం చేస్తున్న మహిళ అధికారి

## క్షేత్ర స్థాయిలో పర్యటించాలి!

**అధికారులకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం**


**సహాయక చర్యల్లో ఈఆర్టీ, ఎస్పీటీ టీమ్స్**

**మ్యాన్ హెూల్స్ తెరవొద్దని పౌరులకు విజ్ఞప్తి**



అధికారులకు సూచనలు చేస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్ట్ 20(ప్రభాత ఉదయం) హైదరాబాద్ మహానగరాన్ని మంగళవారం తెల్లవారుజాము నుంచే వర్షం ముంచెత్తింది. నగరంలోని పలు చోట్ల భారీ వర్షం కురిసింది. దీంతో జలమండలి అప్రమత్తమైంది. ఎండీ అశోక్ రెడ్డి.. జలమండలి ఉన్నతాధికారులతో పాటు జీఎం, డీజీఎం, మేనేజర్ లతో అత్యవసరంగా జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో పలు కీలక సూచనలు, ఆదేశాలిచ్చారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... అధికారులంతా తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, ఎస్పీటీ టీమ్స్ సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. వీలైన చోట్ల క్లోరిన్ బిళ్లలు పంపిణీ చేయాలన్నారు. కలుషిత నీరు సరఫరా అయ్యే ప్రాంతాల్లో.. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. పని జరిగే ప్రాంతాల్లో తప్పని సరిగా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ లాగింగ్ పాయింట్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హెూల్స్ గుర్తించి.. మురుగు పొంగకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మ్యాన్ హెూల్స్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దని నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు. ఏవైనా సమస్యలుంటే.. జలమండలి కస్టమర్ కేర్ సెంటర్ నెంబర్ 155313కి ఫోన్ చేయాలని కోరారు. జలమండలి అధికారులు.. జీహెచ్ఎంసీతో పాటు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ.. సేవలు అందించాలన్నారు. మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో.. జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.



ఎమ్మెల్యే జిఎంఆర్ తో మాట్లాడుతున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

## ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కలిసిన కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు

కొత్తకోట, ఆగస్ట్ 20(ప్రభాత ఉదయం) మూసాపేట మండలం స్ఫూర్తి తాండ గ్రామంలో కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు దేవరకద్ర నియజకవర్గం శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 27 తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కొత్తకోటలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలలో పాల్గొనవలసిందిగా కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాలకొండయ్య యాదవ్, మాందాపూర్ లక్ష్మయ్య యాదవ్, 13వ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, శంకర్ యాదవ్, రాములు యాదవ్, అంజన్న యాదవ్,%ూ% భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ ఆలయానికి సామూహికంగా బోనంతో ఆలయానికి వెలుతున్న మహిళలు

## కొత్తకోటలో ఘనంగా బోనాల పండుగ

కొత్తకోట,ఆగస్టు 20( ప్రభాత ఉదయం) బోనాలు అనేది తెలంగాణలో ఓ ప్రముఖ మైన పండుగ. గ్రామ దేవతలకు బోనం రూపంలో నైవేద్యం సమర్పించడం ఈ పండగ ప్రత్యేకత.ఆషాఢమాసం లో బొన్నాల పండుగ ను హైదరాబాద్ తో పాటు కొన్ని జిల్లాల్లో నిర్వహిస్తారు.శ్రావణ మాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బోనాల పండుగ ప్రారంభం అయ్యింది.శ్రావణ మాసం రెండవ మంగళవారం కొత్తకోట పట్టణం తో పాటు వివిధ గ్రామాలలో బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. గణేష్ నగర్ కాలనీలోని రచ్చబండ మహిళలు బోనాలను సామూహికంగా నిర్వహించి కోట్ల ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని పోశమ్మకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా దండు గడ్డ, గొల్లగేరి, రాఘవేంద్ర కాలనీ, శిశు మందిర్ ఏరియా లో మహిళలు కూడా పెద్ద ఎత్తున బ్యాండు మేళాలతో, డిల్లెం పల్లాలతో ఊరేగింపుగా వచ్చి రామాలయం దగ్గర ఉన్న పోశమ్మ తల్లికి బోనం కుండతో పాటు కోళ్లు, పొట్టేళ్లతో మొక్కులు తీర్చుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా నిర్వాహకులు ఆలయాలకు విద్యుత్ దీపాలతో ముస్తాబు ఏర్పాటు చేశారు.ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మంజునాథ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



తప్పెట్లు, డప్పు సన్నాయిలతో సామూహికంగా బోనాలతో వెళ్తున్న మహిళలు

## రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా పోచమ్మ పండుగ బోనాలు

కొత్తకోట, ఆగస్ట్ 20(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామం లో ప్రజలు బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం ప్రతి ఏడాది శ్రావణమాసంలో గ్రామ భక్తులు భక్తిశ్రద్ధలతో పోచమ్మ పండుగ జరుపుకోవాలని ఆనవాయితీ. తప్పెట్లు, డప్పు, సన్నాయి నేల తాళాలతో మహిళలు సామూహికంగా శిరస్సుపై బోనం పెట్టుకొని ఆలయానికి వెళ్లి అమ్మ వారికి నైవేద్యాన్ని సమర్పించారు.



రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## స్వర్గీయ రాజీవ్ గాంధీ హాయంలో దేశంలో విప్లవాత్మక మార్పులు

**మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్**

**కొత్తకోటలో ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయరాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

కొత్తకోట, ఆగస్టు 20( ప్రభాత ఉదయం) భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ హాయంలో దేశంలో విప్లవాత్మక మార్పులు జరిగాయని మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ అన్నారు. మంగళవారంకొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 జయంతి వేడుకలను మండల, పట్టణ అధ్యక్షులు బీచుపల్లి, మేస్త్రి శ్రీను,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ మాట్లాడుతూ... భారతదేశంలో వ్యవసాయం, కంప్యూటర్ రంగం, అన్ని రంగాల్లో భారతీయ దేశాన్ని ముందుకు నడిపించిన ఒకే ఒక వ్యక్తి రాజీవ్ గాంధీ అనిఅన్నారు. నూతన పరిశ్రమలు తెచ్చి విదేశీ పెట్టుబడులకు నాది పలికిన మార్గ దర్శకుడు భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని చెప్పారు. రాహుల్ గాంధీతండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కనీసం ఉపాధి కూడా దొరకని పేదలకు 100 రోజుల పని కల్పించి ప్రతి బీదవానికి జీవనోపాధిని కల్పిస్తున్నారని చెప్పారు. భారతదేశం అన్ని రంగాల్లో బాగుపడుతుందంటే రాజీవ్ గాంధీ కుటుంబమే ఈ దేశానికి రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి,సలీంఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిపి రాములు, శేఖర్ రెడ్డి, మిషేక్ ,సంధవెంకటేష్,,సుభాష్, జెకె రాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ప్రజలకు సూచనలు చేస్తున్న అధికారులు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(ప్రభాత ఉదయం)వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా ఇన్చార్జి రామకృష్ణ అన్నారు. మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ లో ప్రభుత్వపాఠశాలలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు, కాలనీ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా ఇంచార్జ్ రామకృష్ణ మాట్లాడుతూ వానాకాలంలో మలేరియా, పైలేరియా, అతిసారా, మెదడువాపు, డెంగీ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఎక్కువ నీటినిల్వలు ఉన్న ప్రాంతాలలో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయన్నారు. మురుగు కాల్వలను శుభ్రపర్చాలని, ప్లాస్టిక్‌ను నిరోధించాలని, బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకుకూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శివన్న, సుమిత్, చందర్ రెడ్డి,జిల్లా ఏపీడమలాజీ కోర్డినేటర్ హనుమంతు,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కండక్టర్ భారతిని సన్మానిస్తున్న ఆర్టీసిఎండి విసి సజ్జనార్

## ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

**బస్సులో మహిళకు ప్రసవం చేసిన మహిళా కండక్టర్**

**కండక్టర్‌ను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు20(ప్రభాత ఉదయం)టీజీఎస్ ఆర్టీసీ గద్వాల్ డిపో బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో మంగళవారం సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ గద్వాల ఆర్టీసి డిపోకు చెందిన కండక్టర్ భారతీ, డ్రైవర్ అంజి, స్టాప్ నర్సు అలివేలి మంగ లను ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు గద్వాల ఆర్టీసి బస్సులో జన్మించిన చిన్నారికి బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు. సోమవారం గద్వాల మండలం కొండపల్లికి చెందిన నిండు గర్భిణి సంధ్య గద్వాల్ నుంచి వనపర్తికి హెల్త్ చెకప్ కోసం గద్వాల ఆర్టీసి బస్సులో వెళ్లుతుండగా పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. గమనించిన మహిళా కండక్టర్ భారతీ, స్టాప్ నర్సు అలివేలిమంగ, ప్రయాణికుల సహాయంతో బస్సులోనే ప్రసవం చేయగా సంధ్య పండంటి ఆడబిడ్డకు జన్మించిన సంగతి తెలిసిందే. ఇందుకుగాను ఆర్టీసి ఎండీ వీసీ సజ్జనార్ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సిబ్బందికి, స్టాప్ నర్సును సన్మానించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసి ఎండీ వీసీ సజ్జనార్ కు కండక్టర్ భారతీ రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్టీసి డిఎం సిహెచ్ మురళీ కృష్ణ, పాల్గొన్నారు.

## కవిత బెయిల్‌పై 27న విచారణ

**22న సమాధానం ఇస్తామన్న ఇడి**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం): ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 22లోగా సమాధానం ఇస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మంగళవార సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఈడీ, సీబీఐ తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనానికి తెలిపారు. ఈడీ కౌంటర్ అఫిడవిట్ సిద్ధమవుతోందని, 22లోగా దాఖలు చేస్తామని రాజు తెలిపారు. ఈ మేరకు కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 12న సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థల సమాధానం కోరింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ, ఈడీ వేర్వేరుగా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.